# ఏపీపీఎస్సీ గ్రూప్‌-2 స్క్రీనింగ్‌ టెస్ట్‌ మోడల్‌ పేపర్‌

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** మదర్‌ థెరెసాకు ఏ సంవత్సరంలో నోబెల్‌ శాంతి బహుమతి లభించింది?

1) 1968 2) 1979 3) 1983 4) 1989

**2.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఫోర్బ్స్‌ మ్యాగజీన్‌ 2016 సంవత్సరానికి ప్రకటించిన ప్రపంచంలో అత్యధిక సంపాదన ఉన్న టీవీ నటీమణుల జాబితాలో బాలీవుడ్‌ నటి ప్రియాంక చోప్రా స్థానం సంపాదించింది.

బి) ప్రియాంక చోప్రా జాబితాలో 8వ స్థానంలో నిలిచింది.

సి) ఈ ఘనత సాధించిన రెండో భారతీయ నటి ప్రియాంకా చోప్రా.

1) ఎ మాత్రమే సరైంది 2) ఎ, బి మాత్రమే సరైనవి

3) ఎ, సి మాత్రమే సరైనవి 4) అన్నీ సరైనవే

**3.** అమెరికా ప్రతిష్ఠాత్మక 'జాతీయ మానవీయ పతకం' గెలుచుకున్న భారత అమెరికన్‌ వైద్యుడు, రచయితను గుర్తించండి.

1) అబ్రహాం వర్ఘీస్‌ 2) అనంత్‌ శ్యామ్‌

3) సుజిత్‌ పటేల్‌ 4) సూరజ్‌ సిక్రీ

**4.** హోం వ్యవహారాలపై పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) పి. చిదంబరం 2) పి. భట్టాచార్య

3) ఆనంద్‌ శర్మ 4) ముకుల్‌ రాయ్‌

**5.** ప్రపంచ జూనియర్‌ రెజ్లింగ్‌ ఛాంపియన్‌షిప్‌ – 2016ను ఎక్కడ నిర్వహించారు?

1) బ్రెజిల్‌ 2) రష్యా 3) జార్జియా 4) జపాన్‌

**6.** రాజ్యాంగంలోని ఏ అధికరణం కింద రాష్ట్రపతి ప్రణబ్‌ ముఖర్జీ ఇటీవల జీఎస్‌టీ మండలిని ఏర్పాటు చేశారు?

1) 249 ఎ 2) 259 ఎ 3) 269 ఎ 4) 279 ఎ

**7.** పెట్టుబడుల వృద్ధి, భవిష్యత్‌ అంచనాలపై రిజర్వ్‌ బ్యాంకు ఇటీవల నిర్వహించిన అధ్యయనం ప్రకారం 2015 – 16లో ఎంత శాతం పెట్టుబడుల వృద్ధితో ఆంధ్రప్రదేశ్‌ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది?

1) 11.8% 2) 13.8% 3) 15.8% 4) 17.8%

**8.** ప్రపంచంలోనే అత్యాధునిక, స్వదేశీ క్షిపణి నాశక యుద్ధనౌక 'ఐఎన్‌ఎస్‌ మార్ముగావో'ను నావికా దళం ఇటీవల ఎక్కడ ప్రారంభించింది?

1) విశాఖపట్నం 2) ముంబయి

3) చెన్నై 4) కోచి

**9.** 2016, ఏప్రిల్‌లో నాలుగో, చివరి అణుభద్రత సదస్సు ఎక్కడ జరిగింది?

1) వాషింగ్టన్‌ 2) ప్యారిస్‌ 3) జెనీవా 4) మాస్కో

**10.** రియో పారాలింపిక్స్‌లో భారత్‌ సాధించిన మొత్తం పతకాలు?

1) 4 2) 6 3) 8 4) 10

**11.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య నదీ జల వివాద పరిష్కారానికి ఏర్పాటైన ట్రైబ్యునల్ కాల పరిమితిని కేంద్ర ప్రభుత్వం 2017, సెప్టెంబరు 17 వరకు పెంచింది.

బి) 2010, ఫిబ్రవరి 24న ఈ ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేశారు.

సి) ఏపీ, ఒడిశాలతోపాటు తమిళనాడు, కర్ణాటక మధ్య నదీ జలాల వివాదాలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం ఈ ట్రైబ్యునల్‌కు ఇటీవల సూచించింది.

1) ఎ మాత్రమే సరైంది　　2) ఎ, బి మాత్రమే సరైనవి

3) ఎ, సి మాత్రమే సరైనవి　　4) పై మూడూ సరైనవే

**12.** ఏ దేశం నుంచి 36 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?

1) ఇజ్రాయెల్　　2) రష్యా　　3) ఫ్రాన్స్　　4) చైనా

**13.** ఏ నగరంలోని ప్రఖ్యాత '7 రేస్ కోర్సు రోడ్' పేరును ఇటీవల '7 లోక్ కల్యాణ్ మార్గ్'గా మార్చారు?

1) ముంబయి　　2) కోల్‌కతా　　3) బెంగళూరు　　4) దిల్లీ

**14.** బీసీసీఐ జాతీయ సీనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు ఎంపికయ్యారు?

1) వెంకటేశ్ ప్రసాద్　　2) ఎం.ఎస్.కె. ప్రసాద్

3) అనిల్ కుంబ్లే　　4) రాహుల్ ద్రావిడ్

**15.** నవతేజ్ సర్నా ఇటీవల ఏ దేశంలో భారత రాయబారిగా నియమితులయ్యారు?

1) అమెరికా　　2) రష్యా　　3) చైనా　　4) ఫ్రాన్స్

**16.** ఏ దేశ ప్రతిపాదన మేరకు జూన్ 21ని ఐరాస అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది?

1) భారత్　　2) చైనా　　3) జపాన్　　4) పై మూడూ

**17.** గుంటూరు జిల్లా వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన సచివాలయంలో రాష్ట్ర మంత్రిమండలి తొలిసారిగా 2016లో ఏ రోజున భేటీ అయ్యింది?

1) సెప్టెంబరు 1　　2) అక్టోబరు 1　　3) నవంబరు 1　　4) డిసెంబరు 1

**18.** కిందివాటిలో ఐఆర్‌సీటీసీ (ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్)కు సంబంధించిన ఫోన్ నెంబరు ఏది?

1) 119　　2) 129　　3) 139　　4) 149

**19.** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఎండీ, సీయీవో పదవులకు రాజీనామా చేసిన మహిళను గుర్తించండి.

1) స్వాతి అగర్వాల్　　2) చిత్రా రామకృష్ణ

3) అనితా మూర్తి　　4) అదితి వర్మ

**20.** కొత్త దివాలా స్మృతి 2016లో ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?

1) సెప్టెంబరు 1　　2) అక్టోబరు 1　　3) నవంబరు 1　　4) డిసెంబరు 1

**21.** క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడేల్ క్యాస్ట్రో 2016లో ఏ రోజున మరణించారు?

1) సెప్టెంబరు 25　　2) అక్టోబరు 25　　3) నవంబరు 25　　4) డిసెంబరు 25

**22.** విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి ఎంత రుణం ఇవ్వడానికి ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) అంగీకరించింది?

1) రూ.1292 కోట్లు　　2) రూ.2292 కోట్లు　　3) రూ.3292 కోట్లు　　4) రూ.4292 కోట్లు

**23.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) తమిళనాడు సీఎం దివంగత జయలలిత ఫిబ్రవరి 24, 1948న మైసూరులో జన్మించారు. ఆమె అసలు పేరు కోమలవల్లి.

బి) ఆమె ఏడుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు.

సి) దేశంలో పదవిలో ఉండి మరణించిన ముఖ్యమంత్రుల్లో జయలలిత 17వ వారు.

1) ఎ మాత్రమే సరైంది
2) ఎ, బి మాత్రమే సరైనవి
3) ఎ, సి మాత్రమే సరైనవి
4) పై మూడూ సరైనవే

**24.** టైమ్ మ్యాగజీన్ 2016 సంవత్సరానికి 'ఈ ఏటి మేటి వ్యక్తి'గా ఎవరిని ఎంపిక చేసింది?

1) నరేంద్ర మోదీ
2) బరాక్ ఒబామా
3) డొనాల్డ్ ట్రంప్
4) హిల్లరీ క్లింటన్

**25.** రిసోర్స్ శాట్ – 2ఏ ఉపగ్రహాన్ని ఇస్రో 2016, డిసెంబరు 7న ఏ రాకెట్ ద్వారా కక్ష్యలో ప్రవేశపెట్టింది?

1) పీఎస్ఎల్వీ – సీ34
2) పీఎస్ఎల్వీ – సీ35
3) పీఎస్ఎల్వీ – సీ36
4) పీఎస్ఎల్వీ – సీ37

**26.** ఇతర వెనుకబడిన కులాల (ఓబీసీ) కేంద్ర జాబితాలో ఇటీవల కొత్తగా ఎన్ని కులాలను చేర్చారు?

1) 15
2) 20
3) 25
4) 30

**27.** ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ – 2016 విజేతగా నిలిచిన పీటర్ గిల్‌క్రిస్ట్ ఏ దేశస్థుడు?

1) స్విట్జర్లాండ్
2) అమెరికా
3) జర్మనీ
4) సింగపూర్

**28.** ఫోర్బ్స్ రూపొందించిన ప్రపంచంలో అత్యంత శక్తిమంతుల జాబితా – 2016లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్థానం?

1) 7
2) 8
3) 9
4) 10

**29.** ఇటీవల ఏ దేశంలో భారత్‌లో మాదిరిగానే ఆ దేశ కరెన్సీ పెద్ద నోట్లను రద్దు చేశారు?

1) వెనెజువెలా
2) వియత్నాం
3) బ్రెజిల్
4) ఫిన్‌ల్యాండ్

**30.** ప్రపంచంలోనే తొలిసారిగా ఆర్థిక పరిజ్ఞాన సంస్థల సమూహం 'ఫిన్‌టెక్ టవర్'ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఎక్కడ ప్రారంభించింది?

1) విశాఖపట్నం
2) తిరుపతి
3) అనంతపురం
4) నెల్లూరు

**31.** అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం?

1) సెప్టెంబరు 17
2) అక్టోబరు 17
3) నవంబరు 17
4) డిసెంబరు 17

**32.** అంతర్రాష్ట్ర మండలి స్థాయీ సంఘం ఏ కేంద్ర మంత్రి అధ్యక్షతన పనిచేస్తోంది?

1) రక్షణ
2) విదేశీ వ్యవహారాలు
3) ఆర్థిక
4) హోం

**33.** సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ ఎక్కడ ఉంది?

1) దిల్లీ
2) కోల్‌కతా
3) ముంబయి
4) హైదరాబాద్

**34.** 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వ్యవస్థాపకుడు ఎవరు?

1) బాబా రాందేవ్
2) జగ్గీ వాసుదేవ్
3) శ్రీశ్రీ రవిశంకర్
4) పై ముగ్గురూ

**35.** ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసిన నివేదిక ప్రకారం స్త్రీ, పురుష సమానత్వంలో 144 దేశాల్లో భారత్ స్థానం?

1) 67
2) 77
3) 87
4) 97

**36.** 'మిస్ ఎర్త్ – 2016' టైటిల్ విజేత ఎవరు?

1) క్యాథరిన్ ఎస్పిన్, ఈక్వెడార్
2) బ్రూనా కస్టోడియా, బ్రెజిల్
3) మిషెల్లీ గొమెజ్, కొలంబియా
4) స్టెఫానీ యెస్‌బెల్, వెనెజువెలా

**37.** అమ్మ గొప్పతనానికి గుర్తుగా టీమిండియా క్రికెటర్లు ఇటీవల న్యూజిలాండ్‌తో ఏ నగరంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో తొలిసారిగా తల్లి పేర్లతో ఉన్న జెర్సీలను ధరించారు?

1) చెన్నై
2) అహ్మదాబాద్
3) బెంగళూరు
4) విశాఖపట్నం

**38.** దేశంలో తొలిసారిగా వెయ్యి రూపాయలు, 10 వేల రూపాయల కరెన్సీ నోట్లను ఏ సంవత్సరంలో ఉపసంహరించారు?

1) 1936
2) 1946
3) 1956
4) 1966

**39.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) 2016, నవంబరులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జపాన్‌లో పర్యటించారు.

బి) ఈ సందర్భంగా జపాన్ భారత్‌తో చరిత్రాత్మక పౌర అణు సహకార ఒప్పందంపై సంతకాలు చేసింది.

సి) 2016, డిసెంబరులో జపాన్ ప్రధాని షింజో అబే భారత పర్యటనకు వచ్చారు.

1) ఎ మాత్రమే సరైంది
2) ఎ, బి మాత్రమే సరైనవి
3) ఎ, సి మాత్రమే సరైనవి
4) పై మూడూ సరైనవే

**40.** 2016, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎంతమేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించింది?

1) రూ.1065 కోట్లు
2) రూ.1565 కోట్లు
3) రూ.2065 కోట్లు
4) రూ.2565 కోట్లు

**41.** యూరోపియన్ మహిళల టూర్ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళా గోల్ఫర్‌ను గుర్తించండి.

1) కీర్తి పిరమాల్
2) వందన గోవింద్
3) అదితి అశోక్
4) పావని దుర్తే

**42.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'పోయెస్ గార్డెన్' ఎక్కడ ఉంది?

1) దిల్లీ
2) బెంగళూరు
3) ముంబయి
4) చెన్నై

**43.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'నేషనల్ హెరాల్డ్' పత్రిక ఏ రాజకీయ పార్టీకి చెందింది?

1) భాజపా
2) సీపీఐ
3) సీపీఎం
4) కాంగ్రెస్

**44.** భారత్ సహా ఆసియా దేశాల్లో ఇటీవల 2016లో ఏ రోజున 'సూపర్ మూన్' కనిపించింది?

1) నవంబరు 4
2) నవంబరు 14
3) నవంబరు 20
4) నవంబరు 26

**45.** 2016, నవంబరులో అంతర్జాతీయ వాతావరణ సదస్సును ఏ నగరంలో నిర్వహించారు?

1) లండన్
2) ప్యారిస్
3) మారకేష్
4) దోహా

**46.** సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ ఎన్నో జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ.100 కోట్లను కేటాయించింది?

1) 150
2) 250
3) 350
4) 450

**47.** ఇటీవల ప్రారంభమైన ప్రతిష్ఠాత్మక ఆగ్రా – లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్ మార్గం పొడవు ఎంత?

1) 302 కి.మీ.
2) 402 కి.మీ.
3) 502 కి.మీ.
4) 602 కి.మీ.

**48.** అగ్ని – 1 క్షిపణి పరిధి ఎంత?

1) 500 కి.మీ.
2) 700 కి.మీ.
3) 1000 కి.మీ.
4) 1500 కి.మీ.

**49.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) సుప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసుడు డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ 2016, నవంబరు 22న హైదరాబాద్‌లో మరణించారు.

బి) మంగళంపల్లి బాల మురళీకృష్ణ 1930, జులై 6న తూర్పుగోదావరి జిల్లాలో జన్మించారు.

సి) మంగళంపల్లి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారైనప్పటికీ చెన్నైలోనే స్థిర నివాసాన్ని ఏర్పరచుకున్నారు.

1) ఎ మాత్రమే సరైంది
2) ఎ, బి మాత్రమే సరైనవి
3) బి, సి మాత్రమే సరైనవి
4) పై మూడూ సరైనవే

**50.** దేశంలోనే మొదటి చెల్లింపు బ్యాంకును రాజస్థాన్‌లో ఏ టెలికాం సంస్థ 2016, నవంబరులో ప్రారంభించింది?

1) ఐడియా
2) రిలయన్స్
3) వొడాఫోన్
4) ఎయిర్‌టెల్

**51.** మహిళలు పనిచేస్తున్న ప్రదేశాల్లో వారిపై లైంగిక వేధింపుల నిరోధానికి ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది?

1) విశాఖ Vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు
2) చంద్రిమా దాస్ Vs స్టేట్ ఆఫ్ కేరళ
3) కునాల్ సాహు Vs స్టేట్ ఆఫ్ పశ్చిమ బెంగాల్
4) లీలా Vs స్టేట్ ఆఫ్ గోవా

**52.** భారతీయులకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని 1911లో ఆంగ్లేయులకు ప్రతిపాదించిన భారతీయుడెవరు?

1) దాదాభాయ్ నౌరోజీ
2) బాలాగంగాధర్ తిలక్
3) గోపాలకృష్ణ గోఖలే
4) లాలాలజపతి రాయ్

**53.** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 (2) (b) ప్రకారం హిందువులు అంటే?

1) కేవలం హిందువులు
2) బౌద్ధులు, జైనులు
3) సిక్కులు
4) అందరూ

**54.** ప్రజా పదవుల దుర్వినియోగాన్ని నివారించే లక్ష్యంతో ఎవరైనా లేని అధికారాన్ని చెలాయిస్తుంటే 'నీవు ఏ అధికారంతో ఆ పనిచేస్తున్నావు'? అంటూ న్యాయస్థానం జారీ చేసే రిట్ ఏది?

1) ప్రొహిబిషన్
2) మాండమస్
3) కోవారెంటో
4) సెర్షియోరరీ

**55.** 'భారత రాజ్యాంగం ఒక చేతితో హక్కులను ప్రసాదించి, మరొక చేతితో వాటిని వెనుకకు తీసుకుంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?

1) నార్మన్ డిఫార్మర్
2) కె.టి. షా
3) విన్‌స్టన్ చర్చిల్
4) కె.ఎం. మున్షీ

**56.** కిందివాటిలో పౌరుల రాజకీయ హక్కును గుర్తించండి.

1) ఎన్నికల్లో ఓటువేసే హక్కు
2) ఎన్నికల్లో పోటీచేసే హక్కు
3) ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు
4) అన్నీ

**57.** భారత రాజ్యాంగంలోని 4వ భాగంలోని ఆదేశిక సూత్రాల్లో ఏ ఆర్టికల్‌లో పేదలకు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించాలని నిర్దేశించారు?

1) ఆర్టికల్ 38(A)
2) ఆర్టికల్ 39(A)
3) ఆర్టికల్ 41(A)
4) ఆర్టికల్ 39(B)

**58.** 'నిర్దేశిక నియమాలనేవి బ్యాంకులు తమ వద్ద ఉండే డబ్బు సౌకర్యాన్ని అనుసరించి చెల్లించే చెక్కు లాంటివి' అని వ్యాఖ్యానించింది ఎవరు?

1) కె.టి. షా 2) కె.సి. వేర్ 3) కె.ఎం. మున్షీ 4) కె.టి. తివారి

**59.** జాతీయగీతం జనగణమనను బహిరంగంగా ఆలపించాలని ఒత్తిడి తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని, మౌనంగా ఉండటం కూడా భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) నవీన్ జిందాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

2) బిజోయ్ ఇమ్మాన్యుయేల్ Vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు

3) బెన్నెట్ కోల్‌మన్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

4) బంధుముక్తి మోర్చా Vs స్టేట్ ఆఫ్ ఉత్తర్‌ప్రదేశ్ కేసు

**60.** రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసే ఆర్టికల్ – 356ను చివరి అస్త్రంగా మాత్రమే వినియోగించాలని, దీన్ని దుర్వినియోగం చేయకుండా రాజ్యాంగ సవరణ చేయాలని ఎవరు సిఫార్సు చేశారు?

1) రాజ్యాంగ పునఃసమీక్ష కమిషన్ 2) రాజమన్నార్ కమిషన్

3) దినేష్ గోస్వామి కమిషన్ 4) మదన్ మోహన్ పూంచి కమిషన్

**61.** మనదేశంలో ఆర్టికల్ – 352 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిని విధించిన రాష్ట్రపతుల్లో లేనివారెవరు?

1) సర్వేపల్లి రాధాకృష్ణన్ 2) వరాహగిరి వెంకటగిరి

3) జ్ఞానీ జైల్‌సింగ్ 4) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

**62.** ఆర్టికల్ – 61 ప్రకారం భారత రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశం నుంచి మన రాజ్యాంగ నిర్మాతలు గ్రహించారు?

1) బ్రిటన్ 2) అమెరికా 3) దక్షిణాఫ్రికా 4) ఫ్రాన్స్

**63.** కిందివాటిలో రాష్ట్రపతి అనుమతితో మాత్రమే పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లును గుర్తించండి.

1) రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ బిల్లు – ఆర్టికల్ 3

2) ద్రవ్యబిల్లు – ఆర్టికల్ 109

3) కేంద్ర బడ్జెట్ ఆర్టికల్ 112

4) అన్నీ

**64.** దేశ పరిపాలనను సమన్వయపరచడంలో భాగంగా ప్రధానమంత్రి అనేక సంస్థలకు అధ్యక్షత వహిస్తారు. కింద పేర్కొన్న వాటిలో దేనికి ప్రధాని అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?

1) జాతీయాభివృద్ధి మండలి 2) జాతీయ భద్రతా మండలి

3) నీతి ఆయోగ్ 4) అన్నీ

**65.** జవహర్‌లాల్ నెహ్రూ 1954లో 'పంచశీల ఒప్పందాన్ని' ఏ చైనా నాయకుడితో ఒప్పందం కుదుర్చుకున్నారు?

1) చౌ – ఎన్ – లై 2) మావో సేటుంగ్ 3) లీప్ చౌన్ పీ 4) లీవ్‌జింగ్

**66.** పాకిస్థాన్ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'నిషాన్-ఇ-పాకిస్థాన్'ను పొందిన ప్రధాని ఎవరు?

1) ఇందిరా గాంధీ 2) వాజ్‌పేయీ 3) మొరార్జీ దేశాయ్ 4) లాల్ బహదూర్ శాస్త్రి

**67.** భారత ప్రభుత్వం 'ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్' (PTG) గా 15 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎన్ని వర్గాలను గుర్తించింది?

1) 75 2) 82 3) 101 4) 117

**68.** భారత పార్లమెంటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టాన్ని 1989, సెప్టెంబరు 11న ఆమోదించగా, అది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1989, అక్టోబరు 2 2) 1990, జనవరి 30 3) 1990, ఏప్రిల్ 14 4) 1990, అక్టోబరు 2

**69.** నక్సల్స్ ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం భారత ప్రభుత్వం 'రోష్ని' పథకం కింద ఎంపిక చేసిన 24 జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన జిల్లాను గుర్తించండి.

1) విశాఖపట్నం 2) శ్రీకాకుళం 3) కర్నూలు 4) తూర్పు గోదావరి

**70.** మనదేశంలో 1949లో మంత్రిమండలి వర్గీకరణకు సంబంధించి 'గవర్నమెంట్ మిషనరీ ఇన్ ఇండియా' అనే అంశంపై సిఫార్సులు చేసిన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?

1) ఎ. కృష్ణస్వామి అయ్యర్ 2) టి.టి. కృష్ణమాచారి

3) మహ్మద్ సయ్యద్ సాదుల్లా 4) ఎన్. గోపాలస్వామి అయ్యంగార్

**71.** SMART అంటే?

1) Simple, Moral, Accoutable, Responsible, Transparent

2) Speical, Mobile, Accountable, Responsible, Transparent

3) Semi, Moral, Accountable, Responsible, Transparent

4) Sure, Mobile, Accountable, Responsible, Transparent

**72.** అమెరికాలో అమల్లో ఉన్న "Due Process of Law" అనే సూత్రాన్ని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు వినియోగించింది?

1) మేనకా గాంధీ 2) ఎ.కె. గోపాలన్ 3) అరుణా రాయ్ 4) ఇందిరా సహాని

**73.** ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు ఎన్ని సంవత్సరాలు?

1) 60 2) 62 3) 65 4) 68

**74.** వాహన కాలుష్యం వల్ల ఆర్టికల్ – 21లో పేర్కొన్న జీవించే హక్కుకు భంగం వాటిల్లుతుందని ఏ నగరంలో డీజిల్ బస్సులను సీఎన్‌జీ బస్సులుగా మార్చాలని సుప్రీంకోర్టు ఆదేశించింది?

1) బెంగళూరు 2) దిల్లీ 3) చండీగఢ్ 4) ముంబయి

**75.** 1984 నాటి కుటుంబ న్యాయస్థానాల చట్టం ప్రకారం కుటుంబ న్యాయస్థానాలను ఏర్పాటు చేసేది ఎవరు?

1) కేంద్ర ప్రభుత్వం 2) రాష్ట్ర ప్రభుత్వం 3) స్థానిక ప్రభుత్వం 4) సుప్రీంకోర్టు

**76.** సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తుల సంఖ్యను నిర్దేశించేది ఎవరు?

1) రాష్ట్రపతి 2) సుప్రీంకోర్టు 3) అటార్నీ జనరల్ 4) పార్లమెంట్

**77.** 1985లో ఆంధ్రప్రదేశ్‌లోని విధాన పరిషత్‌ను తొలగించే తీర్మానాన్ని, 2007లో ఆంధ్రప్రదేశ్‌లో విధాన పరిషత్‌ను పునరుద్ధరించే తీర్మానాన్ని పార్లమెంటులో ఎవరు ప్రవేశపెట్టారు?

1) వీరప్ప మొయిలీ 2) దిగ్విజయ్ సింగ్ 3) హెచ్.ఆర్. భరద్వాజ 4) కమల్‌నాథ్

**78.** రాజ్యసభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో ఎన్నోవంతు మంది ప్రతి రెండేళ్లకోసారి పదవీ విరమణ పొందగా, వారి స్థానంలో కొత్తవారు ఎన్నికవుతారు?

1) $\frac{1}{3}$ వ 2) $\frac{2}{3}$ వ 3) $\frac{1}{4}$ వ 4) $\frac{1}{2}$ వ

**79.** లోక్‌సభ ఆమోదించిన ఆర్థిక బిల్లులను రాజ్యసభకు పంపిన తర్వాత అది ఎన్ని రోజుల్లోగా తన ఆమోదాన్ని తప్పనిసరిగా తెలియజేయాలి?

1) 7 2) 14 3) 45 4) 90

**80.** భారతదేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?

1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ మేయో 3) లార్డ్ కానింగ్ 4) లార్డ్ మెట్‌కాఫ్

**81.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 'రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని' ఏ ఆర్టికల్ ప్రకారం గవర్నరు ఏర్పాటు చేస్తారు?

1) ఆర్టికల్, 243 (J) 2) ఆర్టికల్, 243 (K) 3) ఆర్టికల్, 243 (I) 4) ఆర్టికల్, 243 (Z)

**82.** పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రతను కల్పించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1993, ఏప్రిల్ 24 2) 1993, జనవరి 1 3) 1993, అక్టోబరు 2 4) 1994, ఏప్రిల్ 1

**83.** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి. రామారావు ప్రభుత్వం గ్రామాధికారుల పదవులను ఎప్పుడు రద్దు చేసింది?

1) 1982, అక్టోబరు 2) 1983, జనవరి 3) 1984, జనవరి 4) 1985, ఏప్రిల్

**84.** మెట్రోపాలిటన్ నగరంగా గుర్తించాలంటే ఎంతకుపైగా జనాభా ఉండాలి?

1) 3 లక్షలు 2) 5 లక్షలు 3) 7 లక్షలు 4) 10 లక్షలు

**85.** ఆర్టికల్ – 243 (A)లో పేర్కొన్న గ్రామసభలో సభ్యులుగా ఎవరు ఉంటారు?

1) గ్రామంలోని ప్రజలందరూ 2) గ్రామంలోని వార్డు సభ్యులు

3) గ్రామంలోని రిజిస్టర్డ్ ఓటర్లు 4) గ్రామంలోని పెద్దలు

**86.** కావేరి నదీ జలాల ట్రిబ్యునల్‌కు నేతృత్వం వహించింది ఎవరు?

1) ఎన్.పి. సింగ్ 2) బ్రిజేష్ కుమార్ 3) చతుర్వేది 4) కె.ఎస్. నటాశా

**87.** మనదేశంలో వ్యవసాయేతర భూములపై 'ఎస్టేట్ డ్యూటీ'ని విధించే అధికారం ఎవరికి ఉంది?

1) కేంద్రం 2) రాష్ట్రం 3) జిల్లా పరిషత్ 4) మండల పరిషత్

**88.** మనదేశంలో ద్వంద్వ పౌరసత్వం ఏ రాష్ట్ర పౌరులకు ఉంది?

1) ఝార్ఖండ్ 2) త్రిపుర 3) జమ్మూ కశ్మీర్ 4) తమిళనాడు

**89.** మనదేశంలో జోనల్ కౌన్సిళ్ల సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి

3) కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి 4) కేంద్ర హోంమంత్రి

**90.** 1979లో ఆంధ్రప్రదేశ్‌లో ఎవరి ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు రావడంతో కేంద్ర ప్రభుత్వం విచారణ సంఘాన్ని నియమించింది?

1) భవనం వెంకట్రామ్ 2) జలగం వెంగళరావు 3) మర్రి చెన్నారెడ్డి 4) దామోదరం సంజీవయ్య

**91.** ప్రపంచంలోనే తొలిసారిగా ఎన్నికల ప్రక్రియ ద్వారా కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని కేరళలోని ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగా ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1959 2) 1957 3) 1954 4) 1952

**92.** కిందివాటిలో చెన్నై కేంద్రంగా దక్షిణ ప్రాంతీయ మండలి పరిధిలో లేని రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతాన్ని గుర్తించండి.

1) కేరళ, కర్ణాటక 2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు

3) ఒడిశా 4) పుదుచ్చేరి

**93.** భారతీయ పౌరులందరూ వ్యాపార, వర్తక వృత్తిని నిర్ణయించుకునే స్వేచ్ఛను తెలియజేస్తున్న ఆర్టికల్ ఏది?

1) ఆర్టికల్ 19(1a) 2) ఆర్టికల్ 19(1d) 3) ఆర్టికల్ 19(1e) 4) ఆర్టికల్ 19(1g)

**94.** వీరప్ప మొయిలీ నాయకత్వంలోని రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన మొత్తం నివేదికలు ఎన్ని?

1) 15 2) 19 3) 25 4) 31

**95.** 1983లో ఇందిరా గాంధీ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై నియమించిన కమిషన్‌లోని సభ్యులు-

1) రంజిత్‌సింగ్ సర్కారియా 2) ఎస్.ఆర్. సేన్ 3) బి. శివరామన్ 4) అందరూ

**96.** ఎర్రకోటలో ప్రధానమంత్రి హోదాలో జాతీయ జెండాను ఎగరవేయని ప్రధాని ఎవరు?

1) ఐ.కె. గుజ్రాల్ 2) చంద్రశేఖర్ 3) దేవెగౌడ 4) వి.పి. సింగ్

**97.** కింద పేర్కొన్న దేన్ని వెస్ట్‌మినిస్టర్ పద్ధతిగా పేర్కొంటారు?

1) పార్లమెంటరీ తరహా 2) అధ్యక్ష తరహా 3) సమాఖ్య తరహా 4) ఏక కేంద్ర తరహా

**98.** భారత రాజ్యాంగాన్ని న్యాయవాదుల స్వర్గంగా అభివర్ణించింది ఎవరు?

1) కె.సి. వేర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్ 3) ఐవర్ జెన్నింగ్ 4) మారిస్ జోన్స్

**99.** రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసిన ప్రాథమిక హక్కుల సలహా సంఘానికి అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?

1) జె.బి. కృపలాని 2) సర్దార్ వల్లభాయ్ పటేల్

3) కె.టి. షా 3) ఎన్. గోపాలస్వామి అయ్యంగార్

**100.** 1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానాన్ని ఎవరు ప్రతిపాదించారు?

1) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 2) రాజకుమారి అమృతకౌర్

3) జవహర్‌లాల్ నెహ్రూ 4) సర్దార్ వల్లభాయ్ పటేల్

**101.** చోళుల కాలంనాటి 'శెట్టిరాయ్' పన్ను దేనిపై విధించారు?

1) స్వర్ణకారులు 2) వర్తక సుంకాలు 3) మగ్గం 4) తెలకవారు

**102.** కిందివాటిలో వాస్తవం ఏది?

ఎ) ఓరుగల్లు – మఖ్‌మల్ వస్త్రాలు బి) నిర్మల్ – డమాస్కస్ కత్తులు

సి) గోల్కొండ – వజ్రాల గనులు డి) వెండి నాణెం – రూక

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) సి, డి 4) బి, సి, డి

**103.** 'గండరగండకోల్' అనేది-

1) విజయనగర రాజ్యంలో మంగలిపై విధించే పన్ను

2) విజయనగర రాజ్యంలో నేత పనివారిపై విధించే పన్ను

3) విజయనగర రాజ్య భూకొలబద్ధ

4) విజయనగర రాజ్యంలో భూమిపై వేసే పన్ను

**104.** ఢిల్లీ సుల్తాన్‌లలో నీటి పారుదల పన్ను తొలిసారిగా విధించింది?

1) ఫిరోజ్ షా తుగ్లక్ 2) మహ్మద్ బిన్

3) ముబారక్ షా 4) సికిందర్ లోడీ

**105.** మొఘలుల కాలంలో పన్నువసూలు చేసేవారికి ఇచ్చే రుసుము-

1) జరిబందా 2) మహశిల్కా 3) దహసాల్ 4) పొలాజ్



www.eenadupratibha.net

**106.** కిందివాటిలో వాస్తవం ఏది?

ఎ) భూతనఖా పునరుద్ధరణ చట్టం - 1935

బి) అసోం వడ్డీ వ్యాపారుల చట్టం - 1934

సి) అధిక వడ్డీ నిరోధ వ్యాపారం - 1935

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) సి

**107.** ఈస్టిండియా కంపెనీ వర్తక విధానాలు ఏ రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని తీవ్రంగా చూపాయి?

1) నూలు, నౌకా రంగం 2) సిమెంట్, స్టీలు

3) వ్యవసాయ వాణిజ్యీకరణ 4) ఏదీకాదు

**108.** ఫ్యాక్టరీ చట్టం - 1881కు సంబంధించి వాస్తవాలు ఏవి?

ఎ) 7 - 12 సంవత్సరాల బాలబాలికలు 9 గంటల కంటే ఎక్కువ పని చేయరాదు.

బి) 7 సంవత్సరాలు కంటే తక్కువ వయసున్న బాలలు పనిచేయడం నిషేధం.

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి కాదు

**109.** కిందివాటిలో వాస్తవం ఏది?

ఎ) ట్రేడ్ యూనియన్ చట్టం - 1926

బి) ట్రేడ్ వివాదాల చట్టం - 1929

సి) బొంబాయి పారిశ్రామిక వివాదాల చట్టం - 1938

1) ఎ, బి 2) ఎ, సి 3) ఎ, బి, సి 4) బి, సి

**110.** రాజీవ్‌గాంధీ శ్రామిక కల్యాణ్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2006, ఏప్రిల్ 1 2) 2005, ఏప్రిల్ 1

3) 2008, ఏప్రిల్ 2 4) 2006, ఏప్రిల్ 14

**111.** షేర్వా పన్ను వసూలు చేసినందుకు వసూలు చేసిన ఫీజు ఏది?

1) జరిబానా 2) ముషశీలన

3) కబూలియత్‌లు 4) సికిందరి - గాజ్

**112.** భారత ఆర్థిక వ్యవస్థపై సంపద తరలింపు ప్రభావం?

ఎ) సంప్రదాయ వృత్తుల క్షీణత

బి) పేదరికం పెరుగుదల

సి) కరవు కాటకాలు

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఎ, సి

**113.** భారత్‌లో బ్రిటిష్ వలస దోపిడి రూపం ఏది?

ఎ) వర్తక విధానాలు

బి) పాలనా వ్యయాలు

సి) మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతి

1) బి, సి 2) ఎ, బి, సి 3) ఎ, సి 4) ఎ, బి

**114.** నవ్యగాంధీ నమూనా (పుర)లో ప్రధాన అభివృద్ధి అంశాలు ఏవి?

ఎ) వ్యవసాయం, ఆహార శుద్ధి

బి) విద్యుత్

సి) విద్య, ఆరోగ్యం

డి) సమాచార, సాంకేతిక రంగాల వృద్ధి

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) సి, డి

**115.** కిందివాటిలో అవాస్తవం ఏది?

1) వ్యవసాయ రంగానికి అధిక కేటాయింపులు – 1వ ప్రణాళిక

2) 2వ ప్రణాళిక లక్ష్యం – పారిశ్రామికాభివృద్ధి

3) 12వ పంచవర్ష ప్రణాళిక కాలం – 2011 – 2016

4) 11వ ప్రణాళిక జీడీపీ వృద్ధిరేటు – 8.2%

**116.** ప్రణాళికా కాలం ప్రారంభ పరిస్థితుల్లో వాస్తవం కానిదేది?

1) స్థూల దేశీయ పొదుపు – 10.4%

2) ఎగుమతుల విలువ – రూ.606 కోట్లు

3) విదేశీమారక నిల్వలు (బంగారం ఎస్‌డీఆర్‌లు కలిపి) – రూ.911 కోట్లు

4) జననాల రేటు – 14.7

**117.** వికేంద్రీకృత ప్రణాళికలు భారతదేశానికి అవసరం. ఎందుకంటే?

ఎ) సులభ అమలు విధానం

బి) సంప్రదాయేతర వనరుల వినియోగం

సి) ట్రికిల్ డౌన్ ప్రభావం

డి) సరళ, వాస్తవ ప్రణాళిక

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) సి, డి 4) బి, సి, డి

**118.** కిందివాటిలో నీతి ఆయోగ్ ప్రధాన అంశం కానిది ఏది?

1) మేధో కూటమి

2) కేంద్ర రాష్ట్ర సంబంధాల పెంపునకు కృషి చేయడం

3) వ్యూహాత్మక సలహాలు అందించడం

4) వనరులను పంపిణీ చేయడం

**119.** కిందివాటిలో అవాస్తవం ఏది?

1) JRY – 28 ఏప్రిల్, 1989

2) SGSY ని NRLM గా మార్చారు

3) PMGY – 2000 – 01

4) MANREGA చట్టం – 2004

**120.** కిందివాటిలో అల్ప పారిశ్రామికాభివృద్ధికి కారణం ఏది?

1) అల్ప డిమాండ్ 2) అల్ప అవస్థాపన 3) అల్ప సాంకేతికత 4) అన్నీ

**121.** కిందివాటిలో సంయుక్త రంగంలో స్థాపించని పరిశ్రమ ఏది?

1) కొచ్చిన్ రిఫైనరీ

2) విశాఖ స్టీల్

3) మద్రాస్ రిఫైనరీ

4) మద్రాస్ ఫర్టిలైజర్స్

**122.** పారిశ్రామిక రుగ్మతను హెచ్చరించే విధానాన్ని ఏ పారిశ్రామిక తీర్మానం ప్రవేశపెట్టింది?

1) 1977 2) 1948 3) 1980 4) 1991

**123.** కిందివాటిలో 1991 నూతన పారిశ్రామిక తీర్మానం లక్ష్యం కానిది-

1) ప్రైవేట్ ప్రాధాన్యం పెంపు 2) ఆర్థిక అసమానతల పెంపు

3) నిబంధనల సరళీకరణ 4) ఉత్పాదకస్థాయి పెంపు

**124.** చేనేత/వస్త్రరంగంపై ఏర్పాటు చేసిన కమిటీ అధ్యక్షుడు ఎవరు?

1) మహలనోబిస్ 2) సత్యం 3) సారస్వత్ 4) మల్హోత్రా

**125.** నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ దేని స్థానంలో ఏర్పాటైంది?

1) 1RCI 2) 1RBI 3) BIFR 4) SICA

**126.** కిందివాటిలో వాస్తవం కానిది ఏది.

1) IDBI – 1964 2) ICICI – 1955 3) IFCI – 1948 4) SIDBI – 1988

**127.** వివిధ ప్రణాళికల్లో పారిశ్రామిక రంగం వ్యయాల్లో వాస్తవం ఏది?

ఎ) 2వ ప్రణాళిక – 20.1% బి) 11వ ప్రణాళిక – 5.1%

సి) 5వ ప్రణాళిక – 22.8% డి) 10వ ప్రణాళిక – 4.0

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) సి, డి

**128.** భారత్‌లో పారిశ్రామిక విధాన ప్రకటన చేయని సంవత్సరం -

1) 1956 2) 1948 3) 1966 4) 1991

**129.** ప్రభుత్వ ఉత్పత్తి కార్యకలాపాలను ప్రైవేట్ యాజమాన్యం నిర్వహించడం అనే విధానం దేనికి చెందుతుంది?

1) విశ్వీకరణ 2) ప్రపంచీకరణ 3) ప్రైవేటీకరణ 4) సరళీకరణ

**130.** జాతీయ పోషకత్వ మిషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2001 2) 1991 3) 1995 4) 1982

**131.** లక్షిత ప్రజాపంపిణీ వ్యవస్థను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1957 2) 1992 3) 1985 4) 1996

**132.** వ్యవసాయ, వ్యయాల ధరల కమిషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1964 2) 1965 3) 1985 4) 1990

**133.** వ్యవసాయ ధరల విధానం ప్రధాన లక్ష్యాలు ఏవి?

ఎ) ఆహారభద్రత

బి) వ్యవసాయ ఉత్పత్తి పెంపు

సి) ఆహార వస్తుధరల స్థిరీకరణ

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) బి, సి 4) ఎ, సి

**134.** హరిత విప్లవంలో భాగం కానిది-

1) క్రిమిసంహారకాలు 2) మేలైన విత్తనాలు

3) పాలదిగుబడి పెంపు 4) రసాయన ఎరువులు

**135.** అధిక వ్యవసాయ వృద్ధి సాధించిన ప్రణాళిక ఏది?

1) 10వ 2) 1వ 3) 5వ 4) 9వ

**136.** అఖిల భారత కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?

1) హనుమంతరావు 2) కుమారప్ప
3) నచికేత్ మోర్ 4) బెంటింగ్

**137.** 12వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు ఏవి?

1) శిశుమరణాలు 25కు తగ్గింపు
2) అవస్థాపనా పెట్టుబడులను జీడీపీలో 9%కు పెంచడం
3) తయారీ రంగ వృద్ధిరేటు
4) అన్నీ

**138.** బోనస్ చెల్లింపుల (సవరణ) చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1995 2) 2015 3) 2001 4) 2005

**139.** మానవాభివృద్ధి నివేదిక – 2015కు సంబంధించిన అంశాల్లో వాస్తవం ఏది?

ఎ) భారత ర్యాంకు – 130
బి) సూచీ విలువ – 0.609
సి) భారత్ మధ్యస్థ మానవాభివృద్ధి దేశం

1) ఎ, బి, సి 2) బి, సి 3) సి 4) ఎ, సి

**140.** 'సరిహద్దులో నియంత్రణలేని, వస్తుసేవలు, మూలధనం, శ్రామికులు, సేవల కలయిక ప్రవాహం' అని దేన్ని నిర్వచిస్తారు?

1) విశ్వీకరణ 2) సరళీకరణ
3) ప్రైవేటీకరణ 4) సరిహద్దుల ఏకీకరణ

**141.** ప్రైవేటీకరణ ప్రయోజనాలు ఏవి?

ఎ) పాలనా వ్యయాలు తగ్గుదల బి) ఆదాయ వృద్ధి
సి) పెట్టుబడుల పెరుగుదల డి) ప్రభుత్వ సంస్థల పనితీరు వృద్ధి

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) బి, సి, డి 4) ఎ, సి, డి

**142.** దేశంలో ప్రాంతీయ అసమానతలకు ప్రధాన కారణం కానిది-

1) జనాభావృద్ధి 2) బ్రిటిష్ రెవెన్యూ విధానం
3) భౌగోళిక అంశాలు 4) పరిశ్రమల వికేంద్రీకరణ

**143.** సంతులిత ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యాలు ఏవి?

ఎ) వనరుల వినియోగం బి) ఉపాధి వృద్ధి
సి) సాంఘిక కారకాల వృద్ధి డి) అభిలషణీయ పారిశ్రామిక వృద్ధి

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

**144.** ప్రాంతీయ అసమానతల నిర్మూలనకు జాతీయ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిటీని ఏ ప్రణాళికలో ప్రారంభించారు?

1) 5వ 2) 6వ 3) 3వ 4) 1వ

**145.** పట్టణీకరణ ధోరణిలో వాస్తవం కానిది ఏది? (2011)

1) పట్టణీకరణ శాతం - 31.16

2) పట్టణాల సంఖ్య - 7 935

3) దశాబ్ద వృద్ధి శాతం - 21.8

4) చట్టబద్ధ పట్టణాలు అధికం - తమిళనాడు

**146.** పేదరికం విషవలయం భావనకు ఆధారాలు ఏవి?

1) ఉత్పాదకత, ఆదాయం
2) పొదుపు, మూలధనం
3) వనరులు, సాంకేతికత
4) వ్యవసాయం, పొదుపు

**147.** విద్యా మూలధనాన్ని కిందివాటిలో దేనిగా పరిగణిస్తారు?

1) సాంఘిక అవస్థాపన
2) ఆర్థిక అవస్థాపన
3) భౌతిక అవస్థాపన
4) ఏదీకాదు

**148.** జాతీయ సామాజిక సహాయ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1990 2) 1991 3) 1994 4) 1995

**149.** ఆర్థిక సంస్కరణల తర్వాత-

ఎ) FDI ల్లో వృద్ధి
బి) ఆర్థికవృద్ధి
సి) పారిశ్రామికవృద్ధి
డి) తలసరి ఆదాయం వృద్ధి

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి, డి 4) సి, డి

**150.** 'సుస్థిరాభివృద్ధి' ఏ అంశాల సమ్మిళితం?

ఎ) సమాజం బి) ఆర్థికవ్యవస్థ సి) పర్యావరణం

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

## సమాధానాలు

1-2; 2-2; 3-1; 4-1; 5-3; 6-4; 7-3; 8-2; 9-1; 10-1; 11-2; 12-3; 13-4; 14-2; 15-1; 16-1; 17-4; 18-3; 19-2; 20-4; 21-3; 22-4; 23-4; 24-3; 25-3; 26-1; 27-4; 28-3; 29-1; 30-1; 31-2; 32-4; 33-4; 34-3; 35-3; 36-1; 37-4; 38-2; 39-2; 40-1; 41-3; 42-4; 43-4; 44-2; 45-3; 46-3; 47-1; 48-2; 49-3; 50-4; 51-1; 52-3; 53-4; 54-3; 55-1; 56-4; 57-2; 58-1; 59-2; 60-1; 61-3; 62-2; 63-4; 64-4; 65-1; 66-3; 67-1; 68-2; 69-1; 70-4; 71-1; 72-1; 73-3; 74-2; 75-2; 76-4; 77-3; 78-1; 79-2; 80-1; 81-3; 82-1; 83-3; 84-4; 85-3; 86-1; 87-1; 88-3; 89-4; 90-2; 91-1; 92-3; 93-4; 94-1; 95-4; 96-2; 97-1; 98-3; 99-2; 100-3; 101-2; 102-2; 103-3; 104-1; 105-2; 106-3; 107-1; 108-3; 109-3; 110-2; 111-2; 112-3; 113-2; 114-3; 115-3; 116-4; 117-2; 118-4; 119-4; 120-4; 121-2; 122-3; 123-2; 124-2; 125-3; 126-4; 127-3; 128-3; 129-3; 130-1; 131-4; 132-3; 133-2; 134-3; 135-3; 136-2; 137-4; 138-2; 139-1; 140-1; 141-2; 142-4; 143-3; 144-2; 145-3; 146-1; 147-1; 148-4; 149-3; 150-4.